క్లుప్తంగా

సీపీని కలిసిన పోలీస్ అధికారులు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో వివిధ పోలీస్ స్టేషన్లలో రిపోర్ట్ చేసిన పోలీస్ అధికారులు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. సీపీని కలిసిన వారిలో జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, కమాండ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, దేవరుప్పుల ఎస్సై శ్రవణ్, జఫర్‌గడ్ ఎస్సై మహేందర్, శాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ఉన్నారు.

పట్టించుకోని అధికార పార్టీ నేతలు

వరంగల్: వరంగల్ నగరం వరదలతో ముంపునకు గురై ప్రజలు అల్లాడుతుంటే నగరానికి చెందిన అధికార పార్టీ నేతలు మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్ పట్టించుకోవడం లేదని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2021లో వరదల సమయంలో మున్సిపల్ ఎన్నికలు ఉన్న సమయంలో మంత్రి కేటీఆర్‌ను రప్పించి ప్రతీ ఇంటికి రూ.10వేలు ఇస్తామని ప్రకటన చేయించి ఇప్పటివరకు ఇవ్వలేదని పేర్కొన్నారు.

ఎన్జీఓ కాలనీలో 'అక్షరాభ్యాసం'



విద్యారణ్యపురి: ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎన్జీఓ కాలనీ సమీపంలోని ఓ వీధిలో పట్టణ మహిళా సమాఖ్య సభ్యుల సహకారంతో పిల్లలు, వయోజనులకు అక్షరాభ్యాసం, చదవడం, రాయడం అనే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. సెలవు దినాల్లో, తీరిక సమయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈమేరకు పలకలు, పుస్తకాలు, నోట్ పుస్తకాలను పట్టణ మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ చామంతి, స్వప్న, స్వర్ణ, నాయకులు మేరి, ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెండ్లి ఉపేందర్‌రెడ్డి, బూర రామచంద్రరావు అందించారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా చందర్

ఖిలా వరంగల్: ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా తూర్పుకోటకు చెందిన వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ సంగరబోయిన చందర్ నియమితులయ్యారు. ఆయనకు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ నియామక పత్రం అందజేశారు.

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పట్టణ యువత అధ్యక్షుడిగా నవీన్

మడికొండ: హనుమకొండ జిల్లా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పట్టణ యువత అధ్యక్షుడిగా మడికొండ గ్రామానికి చెందిన దువ్వ నవీన్‌ను నియమించారు. ఈమేరకు ఆయనకు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు.

ముదిరాజ్ మహాసభ పశ్చిమ ఇన్‌చార్జ్‌గా రజినీకాంత్



హన్మకొండ చౌరస్తా: తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా 10వ డివిజన్ పరిధిలోని మచిలీబజార్‌కు చెందిన పులి రజినీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు హనుమకొండలోని మహాసభ కార్యాలయంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను పులి రజినీకాంత్ శనివారం అందుకున్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా రాజేందర్



హసన్‌పర్తి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా హసన్‌పర్తి మండలం పెగడపల్లికి చెందిన మ్యాదరబోయిన రాజేందర్ నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్యాంయాదవ్ ప్రకటించారు. కాగా, తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ స్టోర్స్ హమాలీ మృతి



నిరంజన్ (ఫైల్)

హన్మకొండ / వరంగల్ క్రైం : టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ స్టోర్ హమాలీ ఊరుబండి నిరంజన్ (46) మృతి చెందాడు. శనివారం ఉదయం విధులకు వచ్చిన నిరంజన్.. తోటి ఉద్యోగులతో కలిసి హనుమకొండ నక్కలగుట్టలోని స్టోర్స్ ప్రహరీకి పాకిన చెట్లను తొలగించాడు. అనంతరం పనులు ముగించుకుని విశ్రాంతి గదికి వెళ్లి మధ్యాహ్న భోజనం చేశాడు. అనంతరం కొద్ది సేపటికే తనకు ఆరోగ్యం బాగాలేదని తోటి ఉద్యోగులకు చెప్పగా వెంటనే వారు ఆర్‌ఎంపీ వద్దకు, ఆ తర్వాత రోహిణి ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి ఫిట్స్‌తో నిరంజన్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ షూకుర్ పేర్కొన్నారు. కాగా, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ముంపు బాధితులకు దాతల చేయూత

హన్మకొండ: భారీ వర్షాలతో ముంపునకు గురైన ముంపు బాధితులకు టీడీపీ నాయకులు ఆహార పొట్లాలు అందించారు. హనుమకొండలోని రాజాజీనగర్, విద్యానగర్, నయీంనగర్ బాధితులకు టీడీపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అర్షనపల్లి విద్యాసాగర్, పార్టీ నాయకులు ముంపు ప్రాంత ప్రజలను శనివారం పరామర్శించి ఆహారం పొట్లాలు అందించారు. కార్యక్రమంలో టీడీపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రహీం, బర్ల యాకూబ్, కాగితాల జయశంకర్, మాడగాని మనోహర్, కొంగర ప్రభాకర్, అనిశెట్టి సతీష్, కలువాల మహేందర్ పాల్గొన్నారు.

బాధితులకు ఆహార ప్యాకెట్ల పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేగేట్ శివనగర్ తోపాటు ముంపు ప్రాంతాల్లో శివనగర్‌కు చెందిన సామాజికవేత్త మేరుగు అశోక్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులకు దుప్పట్లు, ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం డాన్ బాస్కో, లూయిస్ ఆదర్శ అంధ పాఠశాల పిల్లలకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు.

వరంగల్ 33వ డివిజన్ ముంపు బాధితులకు వన్నాల రవీందర్ కుమార్ సమైక్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ అండగా నిలిచారు. ఒక్కో బాధిత కుటుంబానికి 10కిలోల చొప్పున బియ్యం, నిత్యావసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత చిలువేరు రాజేందర్, ట్రస్టు కార్యవర్గ సభ్యుడు వెంకన్న, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆహార ప్యాకెట్లు అందజేస్తున్న మేరుగు అశోక్



దుప్పట్లు అందజేస్తున్న కార్పొరేటర్ చందన

గణపతినగర్ వాసులకు దుప్పట్ల పంపిణీ

కరీమాబాద్: 42వ డివిజన్ గణపతినగర్ కాలనీవాసులకు కార్పొరేటర్ గుండు చందన శనివారం దుప్పట్లు అందజేశారు. భారీ వర్షాలతో కాలనీ మొత్తం నీట మునగడంతో ప్రజలకు వినయ్ గార్డెన్‌లో పునరావాసం కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, విద్యుత్ ఉద్యోగి కృష్ణ, సంపత్‌రావు, పూర్ణచందర్, కాలనీ అధ్యక్షుడు జాన్ పాల్, కరుణాకర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల దాతృత్వం

న్యూశాయంపేట: నిరాశ్రయులైన నిరుపేదలకు వరంగల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని కాశికుంట, కరీమాబాద్ ప్రాంతాల్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ, అసోసియేషన్ నాయకులు టీ.యుగేందర్, రమేష్, ఇరుకుళ్ల రమేష్, సత్యనారాయణ, ప్రసాద్, కోటేశ్వర్‌రావు, శివకుమార్, భూపాల్‌రావు, మల్లేష్, శ్రీనివాస్, సునీల్, రాజు, విశ్వప్రకాశ్, వెంకటేశ్వర్‌రావు, శ్రీధర్, నాగేశ్వర్‌రావు, కిషోర్, రవి, శివరామప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది



మందులు అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ, కార్పొరేటర్



మడికొండ: ఎంఎస్‌ఆర్ నగర్‌లో వైద్య పరీక్షలు

కాశిబుగ్గ: భారీ వర్షానికి నీట మునిగిన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఈక్రమంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ పాడిమల్లారెడ్డి నగర్‌లో శనివారం వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కానుగంటి స్వామి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మడికొండ: వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన అన్నారు. ఈమేరకు ఆర్‌ఎస్‌ఆర్, ఎంఎస్‌ఆర్ కాలనీల్లో వైద్య శిబిరాలను శనివారం ఏర్పాటు చేశారు. డాక్టర్ నవీన, ఏఎన్‌ఎం సరస్వతి, మంజుల, వైద్య సిబ్బంది, నాయకులు బొల్లికొండ వినోద్, గాండ్ల భిక్షపతి, కొలిపాక కుమార్‌బాబు, అబ్బసాయిలు, కుమార్ రాజా, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. అలాగే, రావినారాయణరెడ్డి నగర్, మంతెన నారాయణరెడ్డి నగర్‌లలో కార్పొరేటర్ పర్యటించారు.

ప్రజల ఇబ్బందులను పట్టించుకోని పాలకులు

వరంగల్ చౌరస్తా: వరద నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గ్రేటర్ పరిధిలోని 27వ డివిజన్ గిర్మాజీపేటలో కొండా సురేఖ, మురళి దంపతులు శనివారం పర్యటించారు. ఇళ్లు కోల్పోయిన వారిని, ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోరంచపల్లిలో వరదల కారణంగా ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మీసాల ప్రకాశ్, నల్గొండ రమేష్, కొత్తపల్లి శ్రీనివాస్, స్వప్న మురళి, రవీందర్, రాజేష్, వినోద్, విశాల్‌బాబు, తైమూర్, మణిదీప్, కిరణ్, వీరప్రతాప్, చిన్న, అనిల్, అన్వేష్, యాకుబ్, సంతోష్, శారద, కీర్తి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



గిర్మాజిపేటలో మాట్లాడుతున్న కొండా సురేఖ

మాదిగ భవనం నిర్మించాలి

హన్మకొండ: హనుమకొండ జిల్లా కేంద్రంలో మాదిగ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మార్పీఎస్ – టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ ఖన్న కోరారు. ఈమేరకు హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును శనివారం కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు మేడ స్వామి, దేవరకొండ సదానందం, బొచ్చు మొగిలి, సిలువేరు సుధాకర్, జన్ను సంజీవ్, పోగుల రాకేష్, గంగారపు సుమన్, మంద రాజశేఖర్, కొడవటి తిరుపతి, వెంకన్న, గన్నారపు అనిల్ కుమార్, రమేష్, కార్తీక్, వినయ్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రొఫెసర్ల రిలే దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం ఎదుట మహిళా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేపట్టిన సమర రిలే నిరాహార దీక్షలు శనివారం మూడవ రోజు కొనసాగాయి. దీక్షల శిబిరాన్ని హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు ప్రారంభించారు. దీక్షలో రాష్ట్ర జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు, రాధిక, రాజేశ్వరి, ప్రణీత, భాగ్యలక్ష్మి, రమాదేవి, శ్రీలత, భావన సిరి, భిక్షపతి ఎర్రగొల్ల రాజు, వెంకట గోపినాథ్, అరూరి సూర్యం, బండి లక్ష్మారెడ్డి, మామిడి లింగయ్య, నాగేశ్వర్‌రావు, గజ్జల మల్లేష్, బొడిగ సతీష్, సత్యజాల కూర్చున్నారు. శిబిరాన్ని కేయూ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సోల్తి కిరణ్, వీరేందర్, ఎడ్ల ప్రభాకర్, నాగయ్య, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

పదవులు ఇవ్వడంపై హర్షం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు కూడా వీసీ రమేష్ పలు పదవులు ఇవ్వడం చారిత్రక నిర్ణయం అని కేయూ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ చిర్ర రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు కేయూలో శనివారం నిర్వహించిన పలువురు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బాధ్యులు డాక్టర్ గజ్జల మల్లేశం, డాక్టర్ వెంకట గోపినాథ్, డాక్టర్ భిక్షపతి, డాక్టర్ అరూరి సూర్యం, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ రాజగోపురం పనులు ప్రారంభం



కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని కాకతీయుల కాలంలో నిర్మించిన రంగనాథస్వామి దేవాలయ రాజగోపుర నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దాత, ప్రముఖ ఆడిటర్ గోసికొండ సుధాకర్, శకుంతల దంపతులు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, సభ్యులు చిలుపూర్ సురేష్, సుల్తాన, సమ్మక్క, వంగరి సమ్మయ్య, కూరపాటి రోజా, మంచాల సృజన, ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

'సినారె' సాహిత్యం చిరస్థాయిగా..

కేయూ క్యాంపస్: తెలుగు సాహిత్య వినీలాకాశంలో మహాకవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సీ.నారాయణ రెడ్డి సాహిత్యం చిరస్థాయిగా నిలిచిపోతుందని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య అన్నారు. సినారె జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాలలో శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ కర్రె సదాశివ్, సమ్మయ్య, రాధాకిషన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో సినారెకు నివాళి

హన్మకొండ: గొప్ప రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సీ.నారాయణ రెడ్డి జయంతిని హనుమాన్‌నగర్ వాసులు శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు మొట్ల మనోహర్, కుమార్‌రెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేష్, శ్రీకాంత్, రవికిరణ్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.



ఆర్ట్స్ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

క్రైస్తవులపై దాడులకు నిరసనగా రేపు శాంతి ర్యాలీ



సమావేశంలో మాట్లాడుతున్న ఐజాక్

నయీంనగర్: దేశంలో క్రైస్తవులపై దాడులకు నిరసనగా త్రినగరి క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు రేవ డాక్టర్ ఐజాక్ తెలిపారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానవీయ ఘటనలు దేశం తలదించుకునేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం హనుమకొండ సీబీఐ మిషన్ హాస్పిటల్ నుంచి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. సమావేశంలో రేవ జోసెఫ్ ప్రభాకర్, జాన్ మార్కండేయ, ఎంఎస్.రాజు, ఇమ్మాన్యుల్, దీన్‌దయాళ్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా, దయాకర్, దానం, వినయ్, క్రిస్టోఫర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలి

ఖిలా వరంగల్: ముంపునకు గురైన వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ.2 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ సిటీ అధ్యక్షురాలు నారగోని స్వప్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల ప్రకాశ్ డిమాండ్ చేశారు. వరంగల్ శంభునిపేటలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. చెరువులు, కుంటలు కబ్జాకు గురికావడంతోనే ముంపు సమస్య ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, డ్రెయినేజీల నిర్మాణ వ్యవస్థ సరిగా లేకపోవడటంతో వరద నీరు కాలనీలను ముంచెత్తుతోందని వాపోయారు. తూర్పు నియోజకవర్గంలో రూ.3,600 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేశామని చెప్పుకుంటున్న ప్రజా ప్రతినిధులు.. ముంపు కాలనీల్లో ట్రాక్టర్లపై తిరుగుతున్నారని ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో మురళీగౌడ్, ఇటుకాల అశోక్, షేర్ల కిషోర్, కురిమిళ్ల సంపత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్వప్న

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారులు, సిబ్బంది లీవ్‌లు రద్దు చేశాం
- పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు వైద్యసేవలు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ
- 'సాక్షి'తో వరంగల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ



గీసుకొండ: వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురియడంతో నీరు నిలిచి నగర ప్రాంతాలు, పల్లెల్లో పా రిశుద్ధ్య సమస్యలు తలెత్తేలా ఉన్నాయి. ఫలి తంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ లాంటి కీటక జనిత వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమా దం ఉంది. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న వైద్య, ఆరోగ్య సేవలను డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ 'సాక్షి'కి వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. భారీ వర్షాల నేపథ్యంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సేవలు అందించేలా చర్యలు చేపట్టాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది లీవ్‌లు రద్దు చేశాం. వరంగల్ నగరంలోని ముంపు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 20 పునరావాస కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో వై ద్యం, మందులు అందించడం జరుగుతుంది. అన్ని పీహెచ్‌సీల్లో పాము, తేలు, కుక్క కాటు మందులతో పాటు జ్వరం, దగ్గు, జలుబు, కలుషిత ఆహారం, నీరు ద్వారా వచ్చే డయేరియా (వాంతులు, విరేచనాల) నివారణ మందులు అందుబాటులో ఉన్నాయి. ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేస్తున్నారు. జ్వర పీడితులు ఉంటే వారికి మందులు ఇస్తున్నారు. నగరంతో పాటు ఖానాపురం, బానోజీపేట, రాయపర్తి (డబ్బ్యా), నెక్కొండ, గీసుకొండ, పర్వతగిరి తదితర పీహెచ్‌సీ ప్రాంతాలను డెంగీ, మలేరియా సోకే సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి దోమలు, జ్వర నివారణపై ప్రత్యేక దృష్టి సారించాం. పరిసరాల శుభ్రత పాటించాలి. కలుషిత ఆహారం, నీరు తీసుకోవద్దు. జ్వరం వస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకోవాలి.

భారీ వర్షాలకు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం

- ప్రత్యేక శిబిరాలు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు
- సెలవులు రద్దు.. ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- అన్ని ఆస్పత్రుల్లో పాము, తేలు కాటుకు మందులు
- 'సాక్షి'తో హనుమకొండ డీఎంహెచ్‌ఓ సాంబశివరావు



ఎంజీఎం : భారీ వర్షాలకు ముంపు ప్రాంతాల ప్రజలు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని హనుమకొండ డీఎంహెచ్‌ఓ సాంబశివరావు అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం వైద్యులు, సిబ్బందిని అప్రమత్తం చేశామని వివరించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం వైద్య, ఆరోగ్య శాఖ తీసుకుంటున్న చర్యల వివరాలను డీఎంహెచ్‌ఓ 'సాక్షి'కి వివరించారు.

రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమయపాలన పాటించని వైద్యులకు మెమోలు జారీ చేయడంతోపాటు వైద్యులు, సిబ్బంది సెలవులను రద్దు చేశాం. ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు కలెక్టర్ ఆదేశాల మేరకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీంను సైతం ఏర్పాటు చేశాం. ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం, పరిసరాల పరిశుభ్రత లోపించడంతో వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయి. మెరుగైన పారిశుద్ధ్యం కోసం పలు ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముందుకు సాగుతున్నాం. ఇందుకోసం కలెక్టర్ శనివారం ఆరోగ్యశాఖ, సంబంధిత శాఖలతో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. దోమల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంచకుండా చూడాలి, గుంతలను మట్టితో పూడ్చివేయాలి, పనికిరాని కూలర్లు, పాత డ్రమ్ములు, సీసాలు లేకుండా చూసుకోవాలి. మెరుగైన పారిశుద్ధ్యం కోసం ప్రజలు సహకరించాలి. నీరు నిల్వ ఉన్న గుంతల్లో క్రిమిసంహారక మందులు, కిరోసిన్, ఇంజన్ ఆయిల్‌లో ముంచిన గుడ్డలు వేయాలి.

త్యాగానికి ప్రతీక మొహర్రం



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న చెన్నం మధు

నయీంనగర్: మహోన్నత త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అని 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు అన్నారు. శనివారం లష్కర్‌బజార్ అషుర్‌ఖానాలో జరిగిన పీరీల పండుగ వేడుకలో చెన్నం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఇస్లాం ధర్మం సంస్థాపన కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, కుల, మతాల సామరస్యాల కోసం ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు చేసిన త్యాగాలకు ప్రతీకగా ఇమామ్ హుస్సేన్ పీరీల పండుగ నిర్వహిస్తారని గుర్తుచేశారు.

మడికొండ: ఇస్లాం పోరాటయోధులు ప్రాణత్యాగానికి గుర్తుగా వారి సేవలను స్మరిస్తూ కులమతాలకు అతీతంగా ప్రతిష్ఠించే మొహర్రం పీరీలను త్యాగనిరతికి ప్రతీకగా కొలుస్తుంటారు. ఈమేరకు మడికొండలో పీరీల వేడుకలను ముస్లింలు శనివారం జరుపుకున్నారు. అనంతరం వాటిని గ్రామంలోని ఏకలవ్య కాలనీలో ప్రతిష్ఠించారు. పీరీలను 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి దర్శించుకున్నారు. దావుద్, అంజాద్, రహీం, రహీంపాషా, అక్బర్‌పాషా పాల్గొన్నారు.

గొడవలకు ఆజ్యం పోస్తున్న కేంద్రం

కాజీపేట: మనుధర్మ శాస్త్రాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, మణిపూర్‌లో రెండు జాతుల మధ్య గొడవలకు ఆజ్యం పోస్తోందని అఖిల భారత షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సినపెల్లి కొమురయ్య విమర్శించారు. కాజీపేటలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మౌనం వీడి మణిపూర్ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సంఘం జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్రమైన విచారణ జరిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, ఎర్ర చంద్రమౌళి, సోమారపు వీరస్వామి, గాదె రాములు, ఐత మల్లేష్, కొడవటి రవి, యాకయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొమురయ్య

పారిశుద్ధ్య చర్యలు వెంటనే చేపట్టాలి



హసన్‌పర్తి: సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కరీమాబాద్: ఇళ్లల్లోకి వరద చేరిన క్రమంలో ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు. గ్రేటర్ పరిధిలోని 43వ డివిజన్ మంగళం కుంటను శనివారం సందర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదురు అరుణ, నాయకులు విక్టర్, ఉదయ్‌కిరణ్, స్పందన, యాకుబ్‌ఖాన్, షణ్ముఖరెడ్డి, క్రాంతి, బాబు, రవి, హనుమాన్‌రెడ్డి, జగపతిరావు, రాకేష్, సారంగం, కిరణ్, సజ్జు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

హసన్‌పర్తి: భారీ వర్షాలకు 56వ డివిజన్‌లోని జవహర్‌కాలనీ, టీఎన్జీవోస్ కాలనీ -2, వెంకటేశ్వర కాలనీ, పరిమళ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీల్లో భారీగా ఆస్తి నష్టం జరిగింది. ముంపునకు గురైన ఆయా కాలనీల బాధితులను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం పరామర్శించారు.

ఆర్టీసీని రక్షించే బాధ్యత ప్రజలదే..



ఖిలా వరంగల్: మాట్లాడుతున్న రమేష్



న్యూశాయంపేట: మాట్లాడుతున్న రాజేందర్‌రెడ్డి

ఖిలా వరంగల్: తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)ను రక్షించే బాధ్యత ప్రజలదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ సూచించారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ బాధ్యులు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దామెర కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు, ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల స్థితి (సేవ్ ఆర్టీసీ అనే అంశం)పై కార్మిక ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో ఏఐటీయూసీ, సీపీఐ, సీఐటీయూ, ఎఫ్‌టీయూ, ఎన్‌టీయూసీ, టీడీపీ, ఏఐసీటీయూ నాయకులు కృష్ణ, ఆర్టీసీ డిపో సెక్రటరీ బి.నరసింహ, దయాకర్, పుల్ల రమేష్, చిలువేరు రవీందర్, సుంచు జగదీశ్వర్, ఉపేందర్, ఎలేందర్, యాకూబ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

న్యూశాయంపేట: ప్రభుత్వ విధానాల వల్ల ఆర్టీసీ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలు పార్టీల నాయకులు మాట్లాడారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా కన్వీనర్ చక్రపాణి, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి అప్పారావు, వెంకట్, కృష్ణ, రాజుగౌడ్ పాల్గొన్నారు.

1న ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

హన్మకొండ: ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి రాజు, కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్ దారా సూరి పిలుపునిచ్చారు. హనుమకొండలోని యూనియన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న హనుమకొండ చౌరస్తా నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీయనున్నట్లు తెలిపారు. సమావేశంలో యూనియన్ నాయకులు గోపనబోయిన రాజు, సార మహేందర్, అక్కనపల్లి అంజయ్య, గొని రాజు, జన్ను కిషన్, రవీందర్, ఆవుల నవీన్ కుమార్, బండారి శ్రీకాంత్, మస్కే కరుణాకర్, ఎండీ.సజ్జు, కొట్టె జోసెఫ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇమ్మడిశెట్టి రాజు

పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

విద్యారణ్యపురి : తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు ఆగస్టు 10 లోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక (టీవీఎస్‌వీ) వరంగల్ సిటీ అధ్యక్షుడు డాక్టర్ పాడిశెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9100174351, 9441261585 నంబర్లలో సంప్రదించాలన్నారు.